మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
శుక్రవారం | 27 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8



# నేడు కేసీఆర్ రాక

**-జిల్లాలో తొలి ప్రచార సభ**
**-పాలేరు నియోజకవర్గం నుండి ప్రారంభం**
**-1న ఇల్లందు, సత్తుపల్లి**
**-5న కొత్తగూడెం, ఖమ్మంలో సభలు**
**-దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా పాలేరును ప్రకటించే ఛాన్స్**
**-ఏర్పాట్లు పూర్తి చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**
**-సభ విజయవంతం కోసం కందాళ కృషి**
**-మళ్లీ పాలేరులో పాగా వేసేందుకు వ్యూహ రచన**





**ఖమ్మం, అక్టోబర్ 26(మనం బ్యూరో):** నేడు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్లచెర్వుకు సిఎం కేసీఆర్ రానున్నారు. మధ్యాహ్నం జరిగే సభలో ఆయన ప్రసంగించనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక తొలిసారిగా జిల్లాకు కేసీఆర్ రానున్నారు. తొలి సభ పాలేరు నియోజకవర్గంలోనే జరుగనుంది. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పది స్థానాల్లోనూ ఈసారి పాగా వేసేందుకు కేసీఆర్ కంకణబద్ధులయ్యారు. అందుకే జిల్లాలో తొలి సభకు శ్రీకారం చుట్టారు. అనంతరం నవంబర్ 1న ఇల్లందు, సత్తుపల్లిలో సభలు జరుగనున్నాయి. మళ్లీ నవంబర్ 6న కొత్తగూడెం, ఖమ్మం సభకు కేసీఆర్ రానున్నారు.

పాలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ సభ నిర్వహిస్తోంది. ఈ సభకు రానున్న కేసీఆర్ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించడంతో పాటు పలు వరాలను కురిపించే అవకాశాలున్నట్లు బిఆర్ఎస్ శ్రేణుల నుండి వినిపిస్తోంది. ఇటీవల సభా స్థలిని పరిశీలించిన ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరులో దళితులు ఎక్కువగా ఉన్నారని, ఈసారి దళితబంధు పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా పాలేరును ఎంపిక చేయాలని సిఎంను కోరినట్లు తెలిపారు. ఈ మేరకు సభలో సిఎం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

### ఎన్నికల విధులను

## సమర్థవంతంగా నిర్వర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 26(మనం బ్యూరో):** ఎన్నికల సంబంధ విధులను సమయపాలనతో సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్, ఎన్నికల విధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు సంబంధ ఫారం-6, ఫారం-8 పెండింగ్ దరఖాస్తులను ఈ నెల 28 లోగా పరిష్కరించాలన్నారు. గత 5 సంవత్సరాల కళ్యాణలక్ష్మి, శాదిముబారక్ డాటా ప్రకారం క్రొత్తగా కోడళ్ల ఓటు ఎక్కడ ఉన్నది విచారించి, వారి అత్తవారి ప్రదేశంలో ఓటు మార్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. జన సమ్మర్థ ప్రదేశాలు, కూడళ్లలో నేను ఓటు వేస్తాను అనే నినాదంతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రచారం కొరకు ప్రత్యేక స్టిక్కర్లు, బ్యాడ్జులు తయారుచేయిస్తున్నట్లు, అట్టి స్టిక్కర్లు ప్రతి ప్రభుత్వ వాహనానికి అంటించాలని, బ్యాడ్జులు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపు ఉత్తర్వులు అందరికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీవో విద్యాచందన, డిఇఓసోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, డిఐఇఓ రవిబాబు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, కలెక్టరేట్ ఏవో అరుణ,పాల్గొన్నారు.

## పేలిన మందుపాతర...

### -పోలీసులకు తప్పిన ప్రమాదం..

### – "ఆవు" బలి

**చర్ల, అక్టోబర్ 26:( మనం న్యూస్ ) :** తెలంగాణ-ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని రాంపురం-పుసుగుప్ప ఆటవీ ప్రాంతంలో గురువారం నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన మందుపాతర పేలటంతో...ఒక ఆవు బలైంది. నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ అడవులలో ప్రెషర్ మైన్ లను అమర్చటం వలన పాడి పశువులపై జీవనధారంగా బతుకుతున్న ఒక గిరిజన రైతు యొక్క ఆవు చనిపోవటం జరిగిందని భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. తన ఆవు చనిపోవటం వలన సుమారుగా లక్ష రూపాయలు నష్టాన్ని కల్గించటమే కాకుండా తన జీవనధారాన్ని కూడా దూరం చేశారని ఆవు యజమాని గిరిజన రైతు తెలిపారన్నారు. అంతేకాక నిత్యం ప్రెషర్ మైన్లను అమర్చుతూ అడవులలో పశువులను మరియు మేకలను మేపుకునే ఆదివాసీ ప్రజల ప్రాణాలతో, పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఆదివాసి ప్రజలకు అండగా ఉంటామని మాయ మాటలు చెబుతూ నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ నాయకులు వారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. మీటింగు లకు హాజరు 2లో..



## లారీ ఢీకొని వివాహిత మృతి

**సత్తుపల్లి అక్టోబర్ 26(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన తడికమళ్ళ సంధ్యారాణి 23 సంబీ వివాహిత ఇటీవల జ్వరం రావడంతో తన భర్త అంజయ్య తో కలిసి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి మెడిసిన్ తీసుకొని తిరుగు ప్రయాణంలో స్థానిక ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద మోటార్ సైకిల్ ను లారీ వెనకనుంచి ఢీకొనడంతో వివాహిత లారీ కింద పడి తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందింది, భర్త అంజయ్య కు తీవ్ర గాయాలు అవటంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు,....



## 15వ బెటాలియన్ వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**సత్తుపల్లి అక్టోబర్ 26(మనం న్యూస్) :** 15 వ ప్రత్యేక పోలీసు పటాలము వారి అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే-2023 దినోత్సవాలలో భాగంగా దేశ శాంతి భద్రతల రక్షణ కొరకై విధి నిర్వాహణలో తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల ఆత్మశాంతి కొరకు తలపెట్టిన బైక్ ర్యాలీ ని మండల పరిధిలోని గంగారం గ్రామము నుంచి సత్తుపల్లి పట్టణం వరుకు ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ శాంతి ర్యాలీని పటాలపు కమాండెంట్ శ్రీ పి.వెంకట్ రాములు జండా ఊపి ప్రారంబించటం జరిగినది. అనంతరం ముఖ్య అతిథి అయిన పటాలపు కమాండెంట్ శ్రీ పి.వెంకట్ రాములు మాట్లాడుతూ, సమాజ రక్షణ కొరకు అసువులు భాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ఈ శాంతి ర్యాలీని నిరవహించటం చాలా గొప్పవిషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతులు యం.ఉదయ్ భాస్కర్ రావు , శ్రీ ఆర్.నాగేశ్వర రావు , ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,.....




## రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది :ఎస్పీ

**మహబూబాబాద్ అక్టోబర్ 26(మనం ప్రతినిధి):-** మీరు చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఐపీఎస్ అన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల వరోత్సవాలలో భాగంగా గురువారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో స్టానిక ప్రభుత్వ ఆసుపత్రి అనుసంధానంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పాల్గొన్నారు.మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని స్టేషన్స్ పరిధి నుండి యువకులు ఉత్సాహంతో రక్తదానం చేసారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సైతం రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. పోలీస్ సిబ్బందితో పాటు మహబూబాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుండి 180 మంది పైగా ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల ప్రాణత్యాగం చేసిన వారందరికీ ఇలాంటి కార్యక్రమాల ద్వారా నివాళి అర్పించాలని అన్నారు. తనతో పాటుగా పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుంది అన్నారు. కులమత భేదం లేని గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి వున్న విలువ అటువంటిదని రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవాలని అన్నారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ,మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్ఐ లు, మహబూబాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్. ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేలిన మందుపాతర

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే చంపుతామని బెదిరిస్తూ అడవినే నమ్ముకుని బ్రతికే ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని...వారి అనాలోచిత చర్యలను ఆదీవాసీ గ్రామాల ప్రజలు గ్రహించి వారిని గ్రామాలకు రాకుండా బహిష్కరించాలని ఏఎస్పి కోరారు.



## జర్నలిస్ట్ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**కురవి అక్టోబర్26 (మనం న్యూస్) :** టియుడబ్ల్యుజెయు(ఐజేయు) సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి మడ్డివీరన్న గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడగా ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటికి రాగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి చందులాల్ నేడు చింతపల్లి లో వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వైరా లో బిఆర్యస్ నిరసన



వైరా లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, దళిత బంధు, గొర్రెల పంపిణీ కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ పథకాలు నిలిపివేయాలంటూ ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ వైరా రింగ్ రోడ్డు సెంటర్ నందు బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్లే కార్డులతో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం. ఈ సందర్భంగా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులు సంతోషంగా ఉండాలని వ్యవసాయ రంగానికి పెద్ద పిట వెయ్యాలని దళితులు ఆర్థికంగా ఎదగాలని యాదవులు ఆర్థికంగా బలపడాలని రైతుబంధు , దళిత బంధు గొర్రెల పంపిణీ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది, గత కొన్ని సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు ప్రతి సంవత్సరం అమలవుతూ వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఆ పథకాలను ఆపాలంటూ కాంగ్రెస్ అధికారులు ఫిర్యాదు చేయడం అభివృద్ధిని అడ్డుకోవడం కాదని ప్రశ్నించారు. దళితులు ఆర్థికంగా బలపడటం కాంగ్రెస్ కు ఇష్టం లేదు, కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమాన్ని చూసి తట్టుకోలేక పోతుంది, కాంగ్రెస్ పార్టీ యాదవుల ఎదుగుదలను చూసి చూడలేని పరిస్థితి, కాంగ్రెస్ పార్టీ కుట్టిల బుద్ధితో పథకాలు ఆపలని అనటం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ తీరుపై అగ్రహం తెలుపుతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే రైతుల సంక్షేమం ఆగిపోద్ది ,దళిత బంధువుని రద్దు చేస్తారు, గొర్రెల పంపిణీని రద్దు చేస్తారు ఉచిత కరెంటును తీసివేస్తారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ ప్రజలకు కష్టాలే తప్ప అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఇప్పటికే కర్ణాటకలో రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని తెలంగాణలో వచ్చి ప్రచారం చేస్తున్నారు అన్నారు. బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దేల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతల్లో ఏమి చేయలేదని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న విధానమే మళ్ళీ కాంగ్రెస్ విధానం అని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా చూసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. మరోసారి కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తున్నారు,కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ధ్వజమెత్తారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్, డాక్టర్ కాపా మురళీకృష్ణ ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,మాదినేని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు చక్కుబాయి ,డాక్టర్ భూమాత కృష్ణమూర్తి ,ఏదునూరు శ్రీనివాసరావు ,కామినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు ,ఆదూరి ప్రేమ్ కుమార్ వల్లెపు రాము,నూకల ప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు,తడికమళ్ళ నాగేశ్వరరావు ,దాసరి శ్రీనివాసరావు,ముల దుర్గా, నూకల వాసు, అయినాల కనకరత్నం ,నారపోగు నాగరాజు, బండారు వాసు, ఏలూరు నరసింహారావు, నందిగా మనోహర్ వేల్పుల నారాయణ, మడుపల్లి కృష్ణ, నల్లగొండ నాని ,పూర్ణ కంటి రామలక్ష్మణులు ,పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ,వజినేపల్లి చక్రవర్తి ,వేముల రవి ,మంచి కంటి అప్పారావు, బత్తుల ఫణి, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్ ,ముఖేష్,యంగ్రతి గోపాలరావు ,మాదినేని లక్ష్మణ్ ,మణీదిప్,గోరంట్ల చందు, విలాసాగరం నరేష్ , ముదిగొండ పుల్లయ్య ,శివ, వల్లేపు పెద్ద రాము, అనుమలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం..

### బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత

**దంతాలపల్లి,అక్టోబర్ 26 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో,నియోజకవర్గంలో కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు.కుటుంబ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కంటే కుటుంబం అభివృది మీదనే ఆలోచన ఉంటుందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో కుటుంబ పాలనపై విరక్తి చెందిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో బిజెపిని అధిక మెజార్టీతో గెలిపిస్తారని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బిజెపి అజెండా ఎగరడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.వివిధ పార్టీల నాయకులు ఆశీస్సులను అందిస్తున్నారని అన్నారు. జిల్లా అద్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో బిఅర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంటే,రాష్ట్రం మాత్రం అప్పులపాలైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచందర్ రావు, అసెంబ్లీ ప్రభారీ దామోదర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కమిటీ కో కన్వీనర్ ధర్మారపు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు అల్లం సాయి కుమార్,మహిళా మొర్చా అధ్యక్షురాలు రాణి రెడ్డి,మండల అధ్యక్షులు బోయిని యాకన్న, బద్రీసేన గౌడ్, దేవా, వెంకటేష్, నగేష్, బింగి రమేష్, ప్రవీణ్,సుమన్, మురళీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దళితుల కుటుంబాల్లో చిచ్చు పెట్టిన బిఆర్ఎస్

- దళితుల ఆత్మీయ సమ్మేళనం హాస్యాస్పదం
- బీఎస్పీ ఖమ్మం జిల్లా ఇంఛార్జి ఉదయ్ స్వేరో

**ఏన్కూరు, అక్టోబర్ 26(మనం న్యూస్):** దళిత బంధు పేరుతో దళిత కుటుంబాల్లో చిచ్చు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ దళితుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం విడ్డూరమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జి ఉదయ్ స్వేరో మండిపడ్డారు. గురువారం ఏన్కూరులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు యంగల నరేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ స్వేరో మాట్లాడుతూ... వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గత 9 సంవత్సరాలుగా దళితులను అనేక రకాలుగా మోసం, దోపిడీ చేసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం హాస్యాస్పదమని ఆరోపించారు. దాదాపు 15 వేలకు పైగా దళితులు ఉన్న నియోజకవర్గంలో ఈ 9 ఏళ్లలో వారి అభివృద్ధి, సంక్షేమంపై కనీసం శ్రద్ద పెట్టని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆత్మీయ సమ్మేళనాలు పెట్టే విషయంలో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. దళితులకు మూడు ఎకరాలు భూమి, ఐదు మండలాల్లో కమ్యూనిటీ హాల్స్, రెండవ విడత దళితబంధు ఇచ్చిన పాపన లేదన్నారు. దళితులు యొక్క ఇనామ్, అసైన్మెంట్ భూములు కబ్జా గురైన, ప్రభుత్వం అభివృద్ధి పేరుతో లాక్కోన అధికారంలో ఉండి పట్టించుకున్న పరిస్థితి లేదని, దళిత బంధు ఇప్పిస్తామని డబ్బులు దండకోని దళితులు కుటుంబాల మధ్య గొడవలు సృష్టించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు. నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరెన్ని ఆత్మీయ సమ్మేళనాలు పెట్టిన ఈ సారి వైరాలో బీఎస్పీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మాడుగుల శరత్, కొణిజర్ల మండల ఇంచార్జి బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న కోటమైసమ్మ జాతర

**కారేపల్లిరూరల్, అక్టోబర్26 (మనం న్యూస్):** దసరా సందర్భంగా నిర్వహించే మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ జాతర గురువారం సైతం కొనసాగింది. ఎనిమిది రోజులపాటు జరిగే ఈ జాతరలో వినోదాలు కోసం జాయింట్ వీల్, క్రాస్ వీల్, సెలంబో, డ్రాగన్ ట్రైన్, బ్రేక్ డాన్స్, చిన్నపిల్లలకు కార్లు అందుబాటులో ఉండగా, ఇక రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. కోట మైసమ్మ ఆలయంలో ద్విచక్ర వాహన పూజలు నిర్వహిస్తే మంచిదని నమ్మకం ఏర్పడడంతో ఉదయం నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలు పూజ కోసం బార్లు తీరాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండి మొక్కలు చెల్లించుకున్నారు. జాతరకు సాయంత్రం వేళ భక్తులు పోటెత్తి వినోదాలతో కేరింతలు కొట్టారు. కారేపల్లి సిఐ బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సుమారు వందమందికి పైగా పోలీస్ సిబ్బందితో జాతర బందోబస్తును కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ వేరువేరుగా ఏర్పాటు చేసినా, జాతరకు భక్తులు పోటెత్తడంతో ట్రాఫిక్ జాం ఏర్పడి భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో సిఐ తిరుపతి రెడ్డి, కారేపల్లి ఎస్సై పుష్పల రామారావు స్వయంగా ట్రాఫిక్ పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. జాతరలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గత వారం రోజులుగా తీసుకున్న చర్యలతో జాతర ప్రశాంతంగా కొనసాగుతుంది. ఈవో వేణుగోపాలచార్యులు ప్రత్యేక సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నారు.





# బిఆర్ఎస్ మేనిఫెస్టోనే తెలంగాణకు భరోసా

-- పేర్లు మార్చి గొప్పలు చెప్పుకుంటున్న ప్రతిపక్షాలు
-- మదన్ లాల్ గెలుపే ధ్యేయంగా కృషి
-- విలేకరుల సమావేశంలో ఉమాశంకర్

**కారేపల్లి, అక్టోబర్26 (మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలందరికీ భరోసాగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కార్యవర్గ బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద పోయిన ఉమా శంకర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో టిఆర్ఎస్ తో పోటీ పడలేక పసలేని విమర్శలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి అన్నారు. ధన్యవంతమైన తెలంగాణ ప్రజల ఎదుట ఇలాంటి చౌకబారు రాజకీయాలు చెల్లవన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్, రాబోయే ఎన్నికలలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను పేర్లు మార్చి తమ పథకాలుగా ప్రతిపక్షాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో మండలంలోని ప్రతి ఒక్కరు టిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి భానోత్ మదన్ లాల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలపై అసలేని ఆరోపణ చేస్తున్న కాంగ్రెస్ 60 సంవత్సరాలలో తెలంగాణకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన్నా ముఖ్యమంత్రిగా సారి కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడొత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు డొంకెన రవీందర్, జవ్వాజి శ్రీను, ధారావత్ బద్దులాల్, ఆదెర్ల రాములు, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, సర్పంచ్, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

**– డీఈవో సోమశేఖర శర్మ**



**ఏన్కూరు, అక్టోబర్ 26(మనం న్యూస్):** దసరా సెలవులు ముగిసిన అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సూచించారు. గురువారం ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులందరితో మాట్లాడి పలు సూచనలు చేశారు. దసరా సెలవుల అనంతరం విద్యార్థులందరూ పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎన్నికల ఆర్డర్ ప్రతులను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**ఏన్కూరు, అక్టోబర్ 26(మనం న్యూస్):** రైతులకు రైతుబంధు నిధులు జమపై ఎలక్షన్ కమిషన్ కు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఫిర్యాదుపై మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలైన రైతుబంధును కాంగ్రెస్ పార్టీ రైతులకు అందకుండా అడ్డుకుంటుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ అంటేనే రైతుల పార్టీ అని, సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు మళ్ళీ కన్నీరే మిగులుతుందని, రానున్న ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు యండ్రాతి మోహన్ రావు, నామ వెంకయ్య, పొన్నం హరికృష్ణ, భూక్య బాలాజీ, చీటి కోటేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, గుగులోతు ఈశ్వర్ నాయక్, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, బానోత్ శంకర్, షేక్ బాజీ, షేక్ నజీర్, ధర్మ, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎమ్మెల్యేగా మళ్లీ మీరే కావాలి

## భట్టిని కోరిన ఎన్ఆర్ఐ దంపతులు



**మధిర, అక్టోబర్ 26 (మనం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ విజయానికి 1360 కిమీ: పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసినందుకు, నాలుగో సారి మధిర నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించాలని సీఎల్పీ నాయకులు,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కకు ఇల్లూరు కు చెందిన ఎన్ఆర్ఐ సైదులు దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటోను మల్లు భట్టి విక్రమార్క కు అందజేశారు. మధిర ఎంఎల్ఏగా మళ్లీ మీరే గెలవాలని ఆకాంక్షించారు.

# రైతుల వ్యతిరేకిగా కాంగ్రెస్ : బిఆర్ఎస్

## – కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం

**కారేపల్లి, అక్టోబర్26 (మనం న్యూస్);** తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ కు ఉన్న అక్కసు మరొకసారి తేటతెల్లమైందని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ అన్నారు. రైతుబంధును నిలుపుదల చేయాలని ఎన్నికల కమిషన్కు కాంగ్రెస్ వినతి పత్రం ఇవ్వడాన్ని తప్పుపడుతూ రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాల మేరకు గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉన్న ప్రేమతో పథకాలను ప్రవేశపెడితే, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలపై ఉన్న కక్షను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు ఇచ్చి ఆ పథకాలను ఆపేందుకు అడ్డుపడుతుందన్నారు. రైతులకు రైతుబంధు 8 ఏళ్లుగా అందజేస్తుంటే కాంగ్రెస్ నాయకులకు కంటికి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల కోసం, అధికారాల కోసం పథకాలు ప్రవేశపెట్టే సంస్కృతి కాంగ్రెస్ దని అందుకే తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశం మొత్తం కాంగ్రెస్ను బహిష్కరించిందన్నారు. కనీసం పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేని కాంగ్రెస్ అధికారంలోకి వస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తక్షణమే రైతుబంధు పట్ల తమ వైఖరిని మార్చుకొని తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ క్షమాపణ చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడొత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి



శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు డొంకెన రవీందర్, జవ్వాజి శ్రీను, ధారావత్ బద్దులాల్, ఆదెర్ల రాములు, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, సర్పంచ్, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు గురించి దిగులొద్దు..

## సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
## బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి
## మీలో ఒక్కడిగా ఉన్నా.. మళ్లీ గెలిపించండి

**కల్లూరు, అక్టోబర్ 26 (మనం న్యూస్):** ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాలల్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచి,కేవలం ప్రారంభోత్సవాలకు, ప్రభుత్వ కార్యకలాపాలకు మాత్రమే పరిమితమయ్యే ఎమ్మెల్యే ని కాదని, నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో జరిగే శుభ,అశుభ కార్యాలకు మీ కుటుంబ సభ్యుడిలాగా గత 15 సంవత్సరాల నుండి మీ మధ్యనే తిరుగుతున్నానని, ప్రతి ఒక్కరి కష్ట సుఖాలలో పాలుపంచుకున్నాని, మీరు అప్పగించిన ప్రతి బాధ్యతను నెరవేర్చానని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే మూడుసార్లు ఆదరించిన మీకు రుణపడి ఉంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరల గెలిపిస్తే మీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ముందుంటానని అన్నారు. ఎవరో చెప్పిన మాటలకు అపోహలతో దళిత బంధు గురించి దిగులు పడవద్దని ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఒకవేళ అనివార్య కారణాలవల్ల అమలు కాని పక్షంలో ప్రజల తరపున కోర్టుకెళ్లైయిన దళిత బంధు అమలు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు గురించి ఇచ్చింది హామీ కాదని, చట్టపరమైన జీవో అని హామీలు ఇచ్చి మరిచే నాయకులను నమ్మొద్దని



అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు తెల్ల కాగితాలకే పరిమితమని అన్నారు.బిఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని సామాజక వర్గాలకు సమన్యాయం చేసే విధంగా ఉందని మేనిఫెస్టో లోని ప్రధాన అంశాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాష్ట్రంలో సాధారణ మరణానికి కూడా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల జీవిత బీమా అందించటం దేశ చరిత్రలోనే లేదని అన్నారు. రైతుల కష్టం తెలిసిన నాయకుడు కాబట్టే నాగార్జునసాగర్ లో నీరు లేనప్పటికీ గోదావరి జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు జలాశయాన్ని నింపి లక్షల ఎకరాల పంటలను నష్టపోకుండా నీరు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని నెలాఖరులోపు పంటలకు నీరు అందించడం జరుగుతుందని అన్నారు. పడమర లోకారం, తూర్పు లోకారం, పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర, పాయపూరు, ముచ్చవరం ఓబుల్ రావు బంజార గ్రామాలలో పర్యటించి బిఆర్ఎస్ మేనిఫెస్టో లోని ముఖ్యంశాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణ్ రావు, సర్పంచులు కళ్యాణపు కొండలరావు, తడికమళ్ల సామేలు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, మాన్ సింగ్, గంగవరపు శ్రీనివాసరావు, రావి సూర్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కందాళ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

## .. సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 26 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలో గురువారం కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జీళ్ళ చెరువు లో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వేముల వీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతి అని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారు అని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలియచేసారు. దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం, మైనార్టీలకు కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చామకూరి రాజు అన్నారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని భారీ



మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ కిన్నెర రమేష్ పసలాది ముత్తయ్య పదముత్యం ప్రసాద్ పప్పుల తిరపయ్య పద ముత్తు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి.పి.ఎస్ బాలికల పాఠశాలలో అల్పాహార పథకం..



**మధిర, అక్టోబర్ 26(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన బ్రేక్ ఫాస్ట్ (అల్పాహార) పథకాన్ని కలెక్టర్( ప్రభుత్వ) ఆదేశాలు ప్రకారం ఎం.పి.పి.ఎస్ బాలికలు మధిర, మధిర మండలాల నందు అమలుపరచడంలోని భాగంగా అల్పాహారంగా ఇడ్లీ ,చట్నీని విద్యార్థినీ విద్యార్థులకు అందించే విధంగా మండల పాఠశాల విద్యాధికారి ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యరమల కోటారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, రాజ్యలక్ష్మి, అఫ్రత్,శోభారాణి, రామకృష్ణ, ఆంజనేయులు, నాగమణి పాల్గున్నారు.

## మాదారంలో విజయ భాయ్ విస్తృత పర్యటన



**కారేపల్లి రూరల్, అక్టోబర్26 (మనం న్యూస్)ః** కారేపల్లె మండల పరిధిలోని మాదారం గ్రామంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భానోత్ విజయభాయి గురువారం విస్తృతంగా పర్యటించారు. మాదారం డోలమైట్ మైన్స్ లోని యూనియన్ నాయకులతో భేటీ అయి సమస్యలపై చర్చించారు. మాధారం గ్రామంలో బానోత్ కుమారి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వాదించారు. గోవిందతండా గ్రామంలో జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతరం గ్రామంలోని సుమారు 50 కుటుంబాలతో భేటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆదిశగా ప్రజలందరూ తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మదారం సర్పంచ్ నరేష్ కుమార్, వి ఎస్ పి కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య కాసాని లక్ష్మీనారాయణ, కిలారి అప్పారావు, రవి, రాయల సత్యనారాయణ, అజ్మీర మంగయ్య, ఎస్ కే సైదులు, గూగులోత్ శీను, మాన్సింగ్, హెమ్లా, బర్మావత్ గోవిందు, బర్మావత్ పాప నాయక్, వీర నాయక్, భానోత్ మల్లికార్జున్, హరి, కృష్ణనాయక్, పాల్గొన్నారు.

## వృత్తివిద్య శిక్షణలో ఆదర్శ కళాశాల విద్యార్థులు

**కారేపల్లి రూరల్, అక్టోబర్26 (మనం న్యూస్)ః** మండల కేంద్రమైన కారేపల్లి లోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు దసరా సెలవులు 80 గంటల పాటు వృత్తి విద్యా కోర్సులో శిక్షణ ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ అక్తర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ కళాశాలలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రెగ్యులర్ కోర్స్ తో పాటు వృత్తివిద్య కోర్సులను అందిస్తున్నామని, వృత్తి విద్యలో మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ శిక్షణలో భాగంగా స్థానిక ఫోటోగ్రాఫర్ సైదిరెడ్డి నేతృత్వంలో సాయి శ్రీ డిజిటల్ లో విద్యార్థులకు శిక్షణ అందించి ప్రాథమిక నైపుణ్యం కల్పించినట్లు పేర్కొన్నారు.దీంతో పాటుగా వ్యవసాయ శిక్షణలో భాగంగా డి శ్యాంసుందర్ నేతృత్వంలో స్థానిక శ్రీ శ్రీనివాస నర్సరీలో పది రోజులపాటు విద్యార్థులకు ఉచిత శిక్షణ కొనసాగించామన్నారు. సుమారు 11 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. వృత్తి విద్యకు సంబంధించి ప్రయోగాత్మకమైన శిక్షణ తీసుకోవడంతో అనేకమైన నూతన విషయాలు తెలిశాయని నిజజీవితంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు పేర్కొన్నట్లు తెలిపారు.

## బిటెక్ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 26 ( మనం న్యూస్ ) :** బి టెక్ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు: 0 1 ) ఎ ల క్ట్రి క ల్ ఎ ల క్ట్రా ని క్ ఇంజనీరింగ్(ఈఈఈ)షేక్. రహమత్ బాషా-22సి51ఎ0212, 9.3/10 ఎస్ జి పి ఎ కనపర్తి గోపీచంద్-22సి51ఎ0203, 8.75/10 ఎస్ జి పి ఎ మందలోజు మేఘన-22సి51ఎ0206, 8.6/10 ఎస్ జి పి ఎ02) ఎలక్ట్రానిక్స్కమ్యూనికేషన్ఇంజనీరింగ్(ఈసిఈ) చిలకమర్తి. సత్యహర్షిత-22సి51ఎ0405, 9.15/10 ఎస్ జి పి ఎ నల్లగోపు.శ్రీదివ్య -22సి51ఎ0432, 8.9/10 ఎస్ జి పి ఎ, తొర్లపాటి. రమ్య-22సి51ఎ0454, 8.7/10 ఎస్ జి పి ఎ 03) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సియస్ఈ)తడికమళ్ళ.పుష్పలత-22సి51ఎ0555, 9.50/10 ఎస్ జి పి ఎ నాగళ్ళ. ఇందు-22సి51ఎ0537, 9.48/10 ఎస్ జి పి ఎ పాలెం. హరికీర్తి-22సి51ఎ0545, 9.28/10 ఎస్ జి పి ఎతేజావత్. నందినిభాయ్-22సి51ఎ0557, 9.28/10 ఎస్ జి పి ఎ ,04)కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (మెషీన్ లెర్నింగ్ ) చిరుమామిళ్ల. వర్షిణి-22సి51ఎ6612, 9.5/10 ఎస్ జి పి ఎనారాయణపురపు. తేజశ్రీ-22సి51ఎ6636, 9.2/10 ఎస్ జి పి ఎచేబ్రోలు. పావని-22సి51ఎ6610, 9.1/10 ఎస్ జి పి ఎ05) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడియస్) జలధాని. శివ శశాంక్-22సి51ఎ7218, 8.8/10 ఎస్ జి పి ఎ శీలం. తేజశ్రీ-22సి51ఎ7253, 8.65/10 ఎస్ జి పి ఎ అడపా.భరణి -22సి51ఎ7201, 8.55/10 ఎస్ జి పి ఎ సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్(ఎస్ జి పి ఎ )తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు అండ్ సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు, విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి , కళాశాల చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్ ,ఈఈఈ విభాగాధిపతి కోట.రామకృష్ణప్రసాద్ ,ఈసిఈ విభాగాధిపతి డాక్టర్:పాముల.శేఖర్బాబు , సియస్ఈ విభాగాధిపతి డాక్టర్: షేక్.యాకూబ్ , సి యస్ యం విభాగాధిపతి అడబాల. శ్రీనివాసరావు , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్(ఏఐడియస్) విభాగాధిపతి మొదలగు వారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## మల్లు భట్టి విక్రమార్క గెలుపే లక్ష్యంగా తనయుడి ప్రచారం



**మధిర, అక్టోబర్ 26(మనం న్యూస్):**మధిర పట్టణం ఎన్జీవోస్ కాలనీలో మార్నింగ్ వాక్ లో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క కి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారుఈ ప్రచారంలో డివిజన్ కమిటీ అధ్యక్షులు షేక్ బాజీ, షేక్ గౌసుద్దీన్ (షన్ను) మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

**కూసుమంచి, అక్టోబర్ 26 (మనం న్యూస్) :** కాంగ్రెస్ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కావాలి... రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ లో ఎన్నో ప్రధాన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రధానంగా ఇళ్ళ సమస్య, రేషన్ కార్డు సమస్య, పెన్షన్ సమస్య ఇలా ఎన్నో రకాల , సమస్యలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేసే ఆరు గ్యారెంటీల ద్వారా ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాం అన్నారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేది లేదు , అని తమ ధీమా వ్యక్తం చేశారు,భయబ్రాంతులకు గురి చేసే అధికార పార్టీ నాయకులను తిరగబడి తరిమి కొట్టేందుకు మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. డబ్బు రాజకీయాలు చేస్తుంది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ కాదు అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది తో పాటు తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలిచి అధికారంలోకి వస్తాం అని తమ వ్యక్తం చేశారు, డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు అని జోష్యం చెప్పారు, తొమ్మిదేళ్లలో అభివృద్ధి



చేయలేని మీకు ఈ సారి అధికారం ఎలా వస్తుందని భావిస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలు డిసైడ్ అయ్యారు అని తెలిపారు.

## నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్



**మధిర, అక్టోబర్ (మనం న్యూస్):** మధిర పట్టణ పరిధిలో పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించిన బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉండే నాయకుడు కావాలో... హైదరాబాదులో ఉండే నాయకుడు కావాలో ఒక్క నిమిషం ఆలోచించి ఓటేయండి అని , నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**మధిర, అక్టోబర్ 26(మనం న్యూస్):**రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతు బంధు పథకం పై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు విశ్వసించరని మధిర మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడాన్ని నిరసిస్తూ మధిర పట్టణం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడ్ పేరుతో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలు ఆపేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని తెలిపారు.. రైతుల పొట్ట కొట్టేలా కాంగ్రెస్ పార్టీ చేసే నీచ రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభా స్థలం పరిశీలన





**కూసుమంచి ,అక్టోబర్ 26 (మనం న్యూస్):** శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటలకు జీళ్ళచెర్వు గ్రామ పరిధిలో నిర్వహించే సీఎం కేసీఆర్ పాలేరు నియోజకవర్గం ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పరిశీలించారు.

**సీఎం సభకు పార్కింగ్ ప్రదేశాలు కేటాయింపు**

జీళ్ళచెర్వు గ్రామ పరిధిలో రేపు జరిగే పాలేరు నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసే పార్టీ కుటుంబ సభ్యులకు,అభిమానులకు వాహనాలు పార్కింగ్ ప్రదేశాలు , నాయకులు ఏర్పాటు చేశారు. కూసుమంచి మండలం వైపు నుంచి వచ్చే అభిమానులు అందరు వెంచర్ లో వాహనాలు పార్క చేయగలరు అని తెలియపరిచినారు. ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలేం నుంచి వచ్చే అభిమానులు అందరూ తల్లంపాడు రోడ్డు మీదగా సభ ప్రాంగణంకు 100 మీటర్ల ముందు ఉన్న పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు పార్క్ చేయాలని తెలిపారు. ఐకమత్యంతో ఉండి క్రమశిక్షణతో ఉండి సభ ను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ కు పెరుగుతున్న ప్రజాదరణ..

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, అక్టోబర్ 26 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాటిగూడెం (విప్పచెట్టుగుంపు) గ్రామానికీ చెందిన 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రినీ దళితుడిని చేస్తానని కేసీఆర్ మాట తప్పారనీ, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, దళిత బంధు పేరుతో దళితులందరినీ మరోసారి మోసం చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలు,1.మహాలక్ష్మి స్కీం..2.రైతు భరోసా..3.గృహ జ్యోతి..4.ఇందిరమ్మ ఇండ్లు.5.యువ వికాసం..6.చేయూత. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.దేశంలో,రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పినపాక నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రకటించినటువంటి పథకాలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు చందా నాగేశ్వరరావు, షేక్ రఫీ,మండల నాయకులు దొంతు మల్లయ్య, గాంధర్ల రామనాథం, ఖండే ధనుంజయ్, ఊరగొండ ఆదర్శ్ గౌడ్, సాయి, తదితరులు పాల్గొన్నారు..

# రైతు బంధు నిలిపివేయాలని కాంగ్రెస్ లేఖ రాయడం సరైంది కాదు

## – బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సతీష్ రెడ్డి



**పినపాక, అక్టోబర్ 26(మనం న్యూస్ ):** రైతుబంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పినపాక మండలం ఈ బయ్యారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి, ఇతర నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ ను చూస్తుంటే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన అసహ్యం వేస్తుందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, ఇది పక్కా అన్నారు. రైతుబంధు పథకం అనేది ఈరోజు ప్రవేశపెట్టింది కాదని, రైతులకు ఈ సమయంలో ఆ నగదు ఎంతగానో ఉపయోగపడుత ుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, నియోజకవర్గ బీసీ నాయకులు డాక్టర్ యగ్గడి శ్రీరామ్, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి ,సీనియర్ నాయకులు వాసుబాబు, కొండెరు రాము, వెంకటేశ్వర రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచ్లు ,ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఈసికి రాసిన లేఖను కాంగ్రెస్ ఉపసహరించుకోవాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య



**కరకగూడెం, అక్టోబర్ 26 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రైతుబంధును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే ఎన్నికల సంఘానికి రాసిన లేఖను ఉపసహరించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య డిమాండ్ చేశారు. ఆయన గురువారం కరకగూడెంలో బిఆర్ఎస్ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలెకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతులు వ్యవసాయం కోసం ఎరువుల దగ్గర ఎటువంటి ఇబ్బంది పడకూడదని రైతుబంధు దానితోపాటు రైతు బీమా వంటి పథకాలు తీసుకొచ్చి వాటిని అమలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు బంధు ఇవ్వకూడదని ఈసీకి లేఖ రాయడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు,కరకగూడెం సర్పంచ్ ఊకే. రామనాథం రఘునాధపాలెం సర్పంచ్ పోలబోయిన నరసింహారావు నాయకులు రేగా సత్యనారాయణ,కొంపెల్లి. పెద రామలింగం,గొగ్గల. నర్సయ్య,యువజన నాయకులు కటకం.లెనిన్, ఎగ్గడి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి ఉత్సవాల్లో అన్నదానం



**దమ్మపేట, అక్టోబర్ 26(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో జయలక్ష్మి టాకీస్ వద్ద అపార్ట్మెంట్లో గత తొమ్మిది రోజులుగా విజయదశమి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ కమిటీ మాట్లాడుతూ గత పది రోజులుగా ప్రతిరోజు అమ్మవారికి నిత్య పూజలు అలంకారాలు ఘనంగా నిర్వహించినట్లు తలెఇపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అత్తిలి శ్రీనివాసరావు దంపతులు భీమవరపు శ్రీనివాసరావు దంపతులు కేదాశి వెంకట సత్యనారాయణ దంపతులు అత్తులూరి సతీష్ దంపతులు అత్యం అచ్యుతరావు దంపతులు మహిళా భక్తులు పాల్గొనడం జరిగింది

# ముమ్మరంగా 6 గ్యారంటీలతో గడపగడపకు ప్రచారం

## భట్టి విజయాన్ని కాంక్షిస్తూ తనయుడితో కలిసి ప్రచారంలో పాల్గొన్న మల్లు నందిని





**మధిర, అక్టోబర్ 26(మనం న్యూస్):** రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ప్రజలంతా కాంగ్రెస్ కోసం ఎదురుచూస్తున్నారని మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క అన్నారు. గురువారం మధిర పట్టణంలో తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్యతో కలిసి ఆమె ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహింస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు గ్యారంటీ లను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగవసారి కూడా భట్టి విక్రమార్కకు అవకాశం ఇచ్చి ఇటు మధిరలోను అటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ శ్రీలత



**బూర్గంపహాడ్, అక్టోబర్ 26 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయితీ లో గల గాంధీ నగర్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి నాయకులు సైనికుల్లా పనిచేసే నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడి పని చేసి టిఆర్ఎస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, యూత్ నాయకులు, బూతు కోఆర్డినేటర్లు, మహిళా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓణిల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న బట్టా విజయ్ గాంధీ



**బూర్గంపాడు, అక్టోబర్ 26(మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మేకల రాంబాబు, లీలా దంపతుల ఎకైక కుమార్తె చిరంజీవి వర్సిత ఓణీల అలంకరణ వేడుక సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ్ గాంధీ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువనాయకులు ప్రముఖ న్యాయవాది భజన.సతిష్ సొసైటి డైరెక్టర్ బొల్లు రవి మాజీ సర్పంచ్ బోఁరా.శ్రీను,యువజన నాయకులు గుండె.వెంకన్న, డేరాగుల నాగరాజు గోనెలు చిన వెంకటేశ్వర్లు మేకల చిన్న నిమ్మల.హరీష్ యాదవ్,కే సారాది,చిర్రా నాని యాదవ్ వర్సా.ప్రాకాష్, కుంజ్జా.ప్రవీణ్, ముర్రం రాంబాబు– కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు సోషల్ మీడియా సభ్యులు విజయ్ గాంధీ యువసేన సభ్యులు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుట్రలకు ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పాలి

... సర్పంచ్ భూక్య శ్రావణి



**బూర్గంపహాడ్, అక్టోబర్ 26 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలేం గ్రామం లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి మాట్లాడుతూ రైతులకు భరోసాగా ఉన్న రైతు బంధు నిధులను నిలిపివేయాలంటూ ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ లేఖ రాయడాన్ని తప్పుపట్టారు. రైతులకు అండగా ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ మీద కుట్రలు పన్నుతూ రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో తిరగకుండా చేయాలని కోరారు. రైతులందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి , మండల ఇంచార్జ్ అన్వర్ భాష , సుధాకర్ రెడ్డి ,దుప్పటి రమణ యిమడబత్తిన రామకృష్ణ, బూస్కాని నరేష్ , కోటా జయరాజు గారు,ఎడమకంటి సుధాకర్ రెడ్డి, సానికొమ్ము రామచంద్రరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి

... రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్
... కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
... బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం
... ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు అక్టోబర్ 26 (మనం న్యూస్) :** కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. మణుగూరులోని తెలంగాణ భవన్ (బిఆర్ఎస్ పార్టీ) కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేక పార్టీ అని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి సాయంగా పది ధఫాలుగా రబీ,ఖరీఫ్ సీజన్ లకు రైతులకు రైతు బంధు పథకం అమలు చేస్తుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వలేని నాయకులు రేవంత్ రెడ్డి ,భట్టి విక్రమార్క ,ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మాణిక్యం ఠాక్రే లు ఢిల్లీ లో కేంద్ర ఎన్నికల సంఘం కి పిర్యాదు చేసారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం అంటే ఏంటో, రైతుల కష్టాలు ఏమిటో అస్సలు తెలియదు అన్నారు. ఇక దళితుల అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని దళిత బంధు పథకాన్ని కూడా నిలుపుదల చేయాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల, వ్యతిరేక పార్టీ అని స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్ ,మిషన్ భగీరథ వాటర్ ని కూడా ఆపేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీ రామరక్ష అని చెప్పారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చే బూటకపు హామీలను నమ్మి ఆ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతిపాలు అవుతుందన్నారు. కర్ణాటక తరహాలో ఇక్కడ అరాచక పాలన చేసేందుకు కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు, ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు, బిఆర్ఎస్ ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ డిక్లరేషన్ పేరుతో ప్రకటించింది , కాంగ్రెస్ మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు.సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆయన అన్నారు బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఎప్పుడో ఖాయం అయిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ లక్ష కోట్లతో విద్యుత్ సంస్థను గాడిలో పెట్టారని తెలిపారు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ పరిశ్రమలు గృహ అవసరాలను నాణ్యమైన కరెంటును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.అన్నదాతలకు రైతుబంధు రైతు బీమా సాగునీరు సకల ఎరువులు పంటలు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించిన సీఎం కేసీఆర్ రైతు బాంధవుడుగా నిలిచారని కొనియాడారు సీఎం కేసీఆర్ చేపడుతున్న బృహత్తర పథకాలను చూసి ఆర్థిక శాస్త్రవేత్తలు బిత్తర పోతున్నారని అన్నారు.తెలంగాణ బాగు కోసం సీఎం కేసీఆర్ తాపత్రయపడుతుంటే కాంగ్రెస్ నాయకులు అధికారం కోసం అడ్డమైన నిరాధారమైన ఆరోపణలతో సీఎం కేసీఆర్ ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు, ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు.

# అసెంబ్లీ ఎన్నికలకు సిపిఐ సిద్ధం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య




**ఇల్లందు, అక్టోబర్ 26 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలకు సిపిఐ సిద్ధమేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య పేర్కొన్నారు. ఇల్లందు విట్టల్ రావు భవన్ నందు గురువారం ఏర్పాటుచేసిన సిపిఐ పట్టణ మండల కౌన్సిల్ సమావేశంలో సారయ్య మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేసి కార్యకర్తలు సంసిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి నేడు మళ్ళీ అవే మాయమాటలు చెప్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్రూమ్‌లు ఇచ్చారు ,ఎంతమందికి దళిత బంధించారు, బీసీ బందులు ఎవరికి ఇచ్చారు, ప్రభుత్వ పథకాలు ఎంత మేరకు ప్రజల్లోకి చేరాయి అనేది ప్రజలందరికీ తెలుసు అని, ఇక కారుకు బ్రేకు పడడం ఖాయమని కమ్యూనిస్టులతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో సత్తా చుబుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్ పట్టణ మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడత ఐలయ్య, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, 23 వ వార్డు కౌన్సిలర్ రవీందర్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, దాసరి రాజారాం, బొల్లి కొమరయ్య, హరీష్ గౌడ్ సరిత, బంధం లక్ష్మి, శ్రీలక్ష్మి, కనకతార తదితరులు పాల్గొన్నారు...

# నియోజకవర్గ అభివృద్ధి రేగా కాంతారావుతో సాధ్యం...

## రేగా ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి మండల అధ్యక్షులు రావుల.సోమయ్య...



**కరకగూడెం, అక్టోబర్ 26 (మనం న్యూస్):** పినపాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా. కాంతారావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం,అనంతారం గ్రామలలో పర్యటించి పినపాక ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ విస్తృతంగా ప్రజల వద్దకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు. అలాగే పినపాక నియోజకవర్గం ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే అది రేగా కాంతారావు కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రేగా సత్యనారాయణ, కొంపెల్లి పెద రామలింగం,ఎలిపెద్ది. శ్రీనివాస రెడ్డి,ఎన్నికల బూతు కమిటీల మండల ఇంచార్జీ రావుల.శ్రీనివాస్, యువజన నాయకులు కటకం.లెలిన్,కొంపెల్లి.సుధాకర్, నిట్టా.ప్రభాకర్,సూతరి.నాగేశ్వరావు,గుడ్ల.రంజిత్ కుమార్,ఎస్టీ సెల్ మండల.అధ్యక్షులు పాయం.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో పిజిటి బయాలజీ పోస్ట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం, అక్టోబర్ 26 (మనం న్యూస్ ):** భద్రాచలం పట్టణం నందు గల తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల యందు పిజిటి బయాలజీ పోస్ట్ భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎమ్మెస్సీ ,బి ఇ డి విద్యార్హత కలిగి ఉండి, కనీసం ఐదు సంవత్సరాల అనుభవంతో ఆంగ్ల మాధ్యమం లో భోదించి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను బయో డేటా తో పాటు విద్యార్హత నకలు, అనుభవం సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ నెల 27 నుండి అక్టోబర్ 30 వరకు, పనిదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించగలరని కోరారు. సంప్రదించాల్సిన చిరునామా ఓల్ రామ్స్ డిగ్రీ కాలేజ్ బిల్డింగ్, కొర్రాజులగుట్ట, భద్రాచలం. ఇతర వివరాలకు 6300708074, 8639270155, 8897755453 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నరసింహారావు మృతి

# నివాళులర్పించిన మున్నూరు కాపు సంఘం నేతలు



**దమ్మపేట, అక్టోబర్ 26(మనం న్యూస్):** దమ్మపేట గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వలసాల నరసింహారావు బుధవారం తెల్లవారుజామున హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు. ఆయన మృతికి మున్నూరు కాపు సంఘం నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం బాధ్యులు చిన్న శెట్టి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ వలసాల నరసింహారావు మృతి కాపు సంఘానికి తీరని లోటు అని వారన్నారు. అలాగే నరసింహారావు వెటర్నరీ అసిస్టెంట్గా బాధ్యతలు వహిస్తున్నప్పుడు వృత్తి పట్ల చాలా అంకితభావంతో పనిచేసేవారని వారి మృతికి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ సంతాపం వ్యక్తం చేసిన వారిలో చినశెట్టి గోపి, చినశెట్టి అప్పారావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి చిట్టిబాబు, కోరుకొండ భాస్కరరావు, మురహరి నాగరాజు, మురహరి రాంబాబు, చెవ్వ వెంకట్, చవ్వా పోలయ్య, బండారి సూర్యనారాయణ, సుధా పల్లి నాగరాజు, మనం రిపోర్టర్ తోట మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం

... చెడు వ్యసనాలకు లోనై జీవితాలను దుర్భరం చేసుకోవద్దు

.... యువతకు పిలుపునిచ్చిన డి.ఎస్.పి రమణమూరి



**ఇల్లందు, అక్టోబర్ 26 (మనం న్యూస్):** ఇల్లందు పోలీస్ స్టేషన్లో గురువారం డీఎస్పి రమణమూర్తి నేతృత్వంలో సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారుగా వందమంది యువకులు రక్త దానం చేశారు. సబ్ డివిజన్ స్థాయి సిఐలు ఎస్ఐలు కానిస్టేబుల్స్ తో పాటు సబ్ డివిజన్ పరిధిలోని గుండాల అల్లపల్లి టేకులపల్లి కామేపల్లి బయ్యారం కొమరారం పరిధిలోని యూత్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసే విషయంలో బొంబాయి తండా మహిళ సర్పంచ్ రక్తదానం చేయడం విశేషం. మహిళ ముందుకు వచ్చి రక్తదానం చేసినందుకు గాను డి.ఎస్.పి రమణమూర్తి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు డీఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ ముందుగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వారికోసం ఒక రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం దేశ రక్షణ కోసం కానీ జిల్లా స్థాయి మండల స్థాయిలో పౌరులు యువత ముందుండాలని యువత ముందుకు వస్తేనే ఏ కార్యక్రమమూ అయిన దిగ్విజయంగా కొనసాగుతుందని యువత స్ఫూర్తితో ప్రతీ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ముఖ్యంగా సమసమాజ స్థాపనలో ముందుండాలని యువత ప్రలోభాలకు లోనవ్వకుండా ముఖ్యంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో యువత మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యువతకు చెడు మార్గంలో పయనించడానికి ముఖ్యంగా ఇల్లందు పట్టణంలో గంజాయి డ్రగ్స్ విపరీతంగా చేస్తున్నారని వీలైతే ఆ సమాచారాన్ని కిందిస్థాయి పోలీసు ఉద్యోగులకు కాకుండా పెద్ద స్థాయిలో ఉన్న అధికారులకు సమాచారం చేరవేస్తే చెడు మార్గాలలో యువతను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్న దుర్మార్గులకు సరైన గుణపాఠం చెబుతామని పోలీసులు తమ కర్తవ్యాలకి ఎప్పుడు వెనకాడరని అడ్డు వస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ఉద్దేశం లేదని వారు హితవు పలికారు. ఇప్పటికైనా యువత ప్రలోభాలకు లోనవకుండా సన్మార్గంలో దేశ భవిష్యత్తుకు పునాదులు వేసే నేటి యువత రేపటి నేతలు కావాలని వారుకోరారు .ఈకార్యక్రమంలో ,ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి, సబ్ డివిజన్,సిఐలు కరుణాకర్,రవీందర్,ఇంద్రశేనా రెడ్డి ఆర్ఐలు కామరాజు,కృష్ణారావు, ఎస్సైలు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో తెలంగాణ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– మాలమహానాడు జిల్లా అద్యక్షులు పూల రవీందర్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26 (మనంప్రతినిధి):** తెలంగాణ మాలమహానాడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో మండల కేంద్రంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు. పూల రవీందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర మైన పోస్ట్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని, కావున మాల సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు పూల రవీందర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్ష, తెలంగాణ మాలల ఉనికి వెరసి 2006 అక్టోబర్ 27 న మన జాతీయ అద్యక్షుడు అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా పురుడుపోసుకున్న తెలంగాణ మాలమహానాడు అంచెలంచెలుగా నేడు జాతీయ మాలమహానాడు గా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామాగా నిలిచిందని, దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ,మాలల అస్థిత్వమే లక్ష్యంగా బుద్ధుడు, పూలే, అంబేద్కర్ ల సిద్దాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో సైనికుల్లా పనిచేస్తున్నారని తెలియజేయడం సంతోషంగా ఉందని రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా మాలసోదరులు ఈ అక్టోబర్ 27 న 18 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ పిలుపునిచ్చారు. ప్రతి కూడలిలో జెండా గద్దె ఏర్పాటు చేసి జెండా పండుగ నిర్వహించాలని, ర్యాలీ నిర్వహించి నీలి జెండాల ప్రదర్శన చేయాలని, పండ్ల పంపిణీ, కేక్ ల కటింగ్ తదితర కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కి ఓటమి తప్ప

... ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు

...బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోయం రాజారావు

**చర్ల, అక్టోబర్ 26( మనం న్యూస్ ):** రైతు బంధు, దళిత బందు లను నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేక రాయడాన్ని ఖండిస్తూ చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుబంధు దళిత బంధు ను నిలిపి వేయాలని సెంట్రల్ ఈసీకి ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరొసారి రుజువైందని అన్నారు.అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరని. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే.. నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నరు. తెలంగాణ రైతులకు.. కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారని. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని అన్నారు.ఇంటింటికి మంచినీళ్లు.. ఇరవై నాలుగు గంటల కరెంటు కూడా ఆపెయ్యమంటారేమో?..అందులో కూడా కేసీఆరే కనిపిస్తాడు కదా?.కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని.రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు రెడ్డి, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, బిసి సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, తోటమల్ల రవి, బోళ్ళ వినోద్, తడికల బుల్లేబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరవు, కుప్పల నిరంజన్, అంబోజి సతిష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు పాల్గొనడం జరిగింది

# మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

– జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల

– ఐదు నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు

– అదనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5783 మంది జాభితా

–జూలూరుపాడుకు భద్రాద్రి జిల్లా నుండి

– భద్రాచలం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వెంకటాపురం, వాజేడు మండలాలకు ములుగు నుండి కేటాయింపు

– గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు ఖమ్మం నుండి కేటాయింపు



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 26 (మనంప్రతినిధి):** శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే పిఓ, ఎపిఓ, ఓపిఓ ల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో ఎన్నికల సంగం ఆదేశాల మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. రెవెన్యూ జిల్లా పరిధి ఆధారంగా ఐదు నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు చేసినట్లు చెప్పారు. జూలూరుపాడుకు మన జిల్లా నుండి, అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వెంకటాపురం, వాజేడు మండలాలు, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు ములుగు, ఖమ్మం జిల్లాల నుండి సిబ్బందిని కేటాయింపు చేయనున్నట్లు చెప్పారు. మన జిల్లా పరిధిలో ఉన్న 962 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపుకు అన్ని శాఖల నుండి సేకరించిన సిబ్బంది జాబితా మేరకు కేటాయింపు చేస్తున్నామని చెప్పారు. అదనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5783 మంది జాభితాను మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు.నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగింది.మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి మాస్టర్ ట్రైనర్స్ చే పిఓ, ఏపిఓ, ఓపిఓలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మెన్ పవర్ మేనేజ్ మెంట్ అధికారి, డీఈఓ వెంకటేశ్వరచారి, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం అధికారి సుశీల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగ ప్రసాద్ మాస్టర్ ట్రైనర్లు సాయి కృష్ణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల రక్తదాన శిబిరం



**ఆళ్లపల్లి, అక్టోబర్ 26 (మనం న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఇల్లెందు పోలీస్ స్టేషన్ లో డీఎస్పి రమణ మూర్తి ప్రారంభించా రు. ఈ రక్త దాన కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్ఐ రతీష్ పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన వారు అవుతారని, రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలవడంతో పాటు ఏప్పుడు చురుగ్గా ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. రక్తదాన శిబిరంలో కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఆళ్లపల్లి యువత జి ప్రశాంత్, జంపన్న, రాంబాబు, శ్రీకాంత్, నవీన్, రాజేష్ రాజశేఖర్, సిద్ధూ, సంఘసంస్కర్త గుండెబోయిన రామకృష్ణ పాల్గొని రక్తదానం చేశారు.

## న్యాయవాది గుమాస్తా మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26 (మనంప్రతినిధి):** జిల్లా కోర్టులో న్యాయవాది గుమస్తా గా పనిచేస్తున్న వట్టికొండ సుధాకర్ మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం ప్రకటించింది. బుదవారం రాత్రి అనారోగ్యంతో సుధాకర్ మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. సుధాకర్ మృతికి సంతాపంగా గురువారం జిల్లా కోర్టు న్యాయవాదులు విధులకు గైర్హాజరయ్యారు. సంతాప సభకు రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహు, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు జి.కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొనగా న్యాయవాదులు కె.పుల్లయ్య, లక్కినేని సత్యనారాయణ సంతాప సభలో ప్రసంగించారు.